# పునరావృతం

## పి.వి.డి.ఎస్. ప్రకాష్



**"సెక్షన్ ఇన్‌చార్జ్ జనార్ధనం పదవీవిరమణ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజు సాయంత్రం కాన్ఫరెన్స్ హాల్లో గెట్ టుగెదర్. ఉద్యోగ మిత్రులంతా ఈ కార్యక్రమానికి హాజరై జనార్ధనంతో తమకున్న అనుబంధాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుని ఆయనకు సాదర వీడ్కోలు చెబుతారనే ఆశతో.. అందరికీ ఇదే ఆహ్వానం"**

ఆఫీసుకు రాగానే నోటీస్ బోర్డుపై కనిపించిన ప్రకటన చదివాడు జనార్ధనం.

ఒక్కసారి గుండె తడబడింది. ముప్ఫయి సంవత్సరాల ఉద్యోగ జీవితానికి కడపటి వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైంది.

ఆఖరి ఎనిమిది గంటల పనికాలం ఇది. అటెండెన్స్ రిజిష్టర్‌లో చివరి సంతకం పెట్టే రోజిది. తలచుకోగానే జనార్ధనం హృదయం బరువెక్కింది. రేపట్నుంచీ ఈ ఆఫీసుతో తనకసలు సంబంధముండదు. ఇక రోజంతా తీరికే. ఉదయాన్నే హడావిడిగా లేవడం, ఉరుకులు పరుగులతో హైరానాపడడం వుండదు. పూర్తికాలం విశ్రాంతి.

అవును, ఈ రోజే రిటైరవుతున్నాడు తను.

బాధగా నిట్టూర్చాడు జనార్ధనం.

అతడి ఆఖరి కూతురు ప్రమద కళ్ళముందు కదలాడింది. వచ్చే ఏడాది డిగ్రీ కంప్లీట్ చేస్తుంది. ఆ పిల్ల పెళ్ళి బాధ్యత తీరకుండానే రిటైర్మెంట్. తలచుకుంటేనే భయమేస్తుంది. మరో ఏడాది సర్వీస్‌ని పొడిగించుకోవాల్సిందిగా తలచి శ్రీమాన్ గవర్నమెంట్‌వారిని ఎంతగానో అభ్యర్థించాడు తను.

పై అధికారులు 'ససేమిరా' అన్నారు.

ఉద్యోగం చేస్తుంటే వచ్చే పూర్తిజీతమే కుటుంబ అవసరాలకు చాలీచాలకుండా ఉంటే, ఆ జీతం కాస్త పెన్షన్ రూపంలో సగానికి తక్కువగా చిక్కిశల్యమై చేతికందితే పరిస్థితెలా ఉంటుందో అనే బెంగ జనార్ధనాన్ని గత కొద్దిరోజులుగా పట్టి పీడిస్తోంది.

ఇద్దరాడపిల్లల్లో పెద్దదాని పెళ్ళి రెండేళ్ళ కిందటే చేశాడనిపించాడతడు. ఆ పెళ్ళికైన అప్పులు ఇంకా అరకొరగా కొన్ని మిగిలే ఉన్నాయి. భార్య పోయి రెండేళ్ళయింది.

ఆఖరి కూతురు ప్రమద పుస్తకాలు, ఫీజులు తడిసి మోపెడవుతుంటే నెల ఖాతాలో ఎలా గోలా నెట్టుకొస్తున్నాడు.

నెమ్మదిగా జనార్ధనం తన సీటుదగ్గరికొచ్చి కూర్చున్నాడు. రేపట్నుంచీ ఈ సీట్లో మరొకరు కూర్చుంటారు. ఈ ఫైలు, ఈ ఫోన్ మరొకరు ఉపయోగిస్తారు.

'నిన్న ఇది నాది కాదు.. రేపు కూడా నాది కాదు. నాది కాని దానిని వదలి వెళుతున్నందుకు ఎందుకింత విచారం!' నవ్వుకున్నాడు జనార్ధనం.

చుట్టూ చూశాడతడు.

ముకుందం, అఖిల, కస్తూరి, రంగరాజన్, శివరామ్, ఈ మధ్యనే ఆఫీసులో కొత్తగా చేరిన యువకిశోరం కృష్ణకిషోర్..

అందరూ.. అందరూ ఉంటారీ ఆఫీసులో, ఒక్క నేను తప్ప.

గుండె గొంతుకలో అడ్డుపడ్డట్లనిపిస్తోంది.

కళ్ళల్లో నీటిచెమ్మ. జేబులోంచి రుమాలు తీసి తడి కళ్ళు తుడుచుకుంటుండగా సహోద్యోగులు ఒక్కొక్కరే జనార్ధనం దగ్గరికొచ్చారు. ఆత్మీయంగా పలకరిస్తున్నారు. పరామర్శిస్తున్నారు. రేపటి ఉద్యోగ రహిత జీవితాన్ని ఎంతో ఆనందంగా గడపాలని అభిలషిస్తున్నారు.

"సాయంత్రం వీడ్కోలు సభ. మీరు తప్పక రావాలి" ముకుందం చెప్పాడు. ఆఫీసులో ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో చురుగ్గా పాల్గొంటాడతడు.

కొత్త ఆఫీసర్ వచ్చాడంటూ స్వాగత సభ, సహోద్యోగికి ట్రాన్స్‌ఫరయిందంటూ స్నేహపూర్వక సదస్సు, ఎవరో రిటైరవుతున్నారంటూ వీడ్కోలు.. ఇలా ఏదో ఒక 'అకేషన్'ని స్వీకరిస్తూ అందరితో కలిసిపోతుంటాడు ముకుందం.

ఈ కార్యక్రమాల నిర్వహణకుగానూ ఉద్యోగులందరివద్దా అంతో ఇంతో సొమ్ము వసూలు చేస్తుంటాడు. అతడి ఆధ్వర్యంలో గతంలో జరిగిన కార్యక్రమాలకు పలు సందర్భాల్లో జనార్ధనం 'చందా'లిచ్చినవాడే. పెదవులపై ఎంతగా 'నవ్వు' పులుముకున్నా బడ్జెట్‌లో ఈ కోతని ఎలా పూరించాలో అన్న బాధతోనే ఇచ్చేవాడు తప్ప సహృదయంగా తానేనాడూ ముకుందం అడిగిన సొమ్ము ఇవ్వలేదు. అది గుర్తుకొచ్చింది జనార్ధనానికి. అందుకే, తన 'వీడ్కోలు' మరొకరి పర్సుకి బాధాకరం కాకూడదని, మనసులోనైనా ఇబ్బంది పడుతూ ఏ ఒక్కరూ తనకోసం ఒక్క పైసా కూడా తీయకూడదని భావించాడు. సెలబ్రేట్ చేసుకోవడానికి కొత్తగా ఉద్యోగంలోకి చేరడం లేదు తను.. ఉన్న ఉద్యోగాన్ని వదులుకుంటు న్నాడు. ఓ రకంగా చెప్పాలంటే దైనందిన కార్యక్రమాలకు తీవ్ర విఘాతం పలికే రోజు.

తనారోజు ఎంత సాదాసీదాగా అడుగు పెట్టాడో, అలాగే ఏ ప్రత్యేకతలూ లేకుండా ఈ ప్రాంగణం దాటాలి. అందుకే జనార్ధనం ముకుందంతో ఇలా అన్నాడు, "ముకుందం! మరోలా అనుకోకు. వ్యక్తిగతంగా ఈ తరహా సభలకు వ్యతిరేకిని. అర్థం చేసుకుని ఏ ఏర్పాట్లు చేయకుండా ఉంటేనే సంతోషిస్తాను"

"ఇన్నాళ్ళూ మా మధ్య ఉండి పనిచేసి రిటైరవుతున్నారు. ఏదో మనందరి బాంధవ్యానికి గుర్తుగా చిన్న జ్ఞాపిక.."

"ప్లీజ్! నన్ను ఇబ్బంది పెట్టకండి. మీ ఆదరాభిమానాలు నా హృదయంలో ఎప్పుడూ పదిలంగా ఉంటాయి" రెండు చేతులూ జోడించి అన్నాడు జనార్ధనం.

సహోద్యోగులెవరూ మరో మాటనలేక పోయారు. బరువెక్కిన హృదయాలతో ఎవరి సీట్లోకి వారు చేరుతుండగా ఆఫీస్ ప్యూన్ పరశురాం లోనికి అడుగుపెడుతూనే "ఇక్కడే ఇంకా ఉన్నారా సార్! కొంపలు మునిగిపోతున్నాయండీ" అన్నాడు. ఆరా తీస్తే పక్కనే ఉన్న కుమారి బ్యాంక్ మూసేశారంటూ చావుకబురు చల్లగా చెప్పాడా ప్యూన్.

అంతే అందరిలోనూ ఒకటే ఆందోళన. ఒక్క ఉదుటున అంతా పరుగు లంకించుకున్నారు. అరక్షణంలో ఆ బ్యాంకు ముందున్నారు.

అక్కడ, అప్పటికే గుమికూడి ఉన్న డిపాజిట్‌దార్లంతా నెత్తిన చేతులు పెట్టుకుని లబోదిబోమంటున్నారు.

"అమ్మాయి పెళ్ళికోసం దాచిన సొమ్ము.. ఏం చేతునురో దేముడా" అంటూ ఓ ముసలావిడ రోదిస్తుంటే, "మా ఆయన పి.ఎఫ్ డబ్బంతా ఇందులోనే జమచేశారు. జీవితకాలం కష్టించిన సొమ్ము చిటికలో మాయమైపోయిందం"టూ మరో ఆవిడ విలపిస్తోంది.

ముకుందం సహచర మిత్రులందర్నీ కలిసి ఎవరెంతెంత దాచారో ఆరా తీస్తున్నాడు.

జనార్ధనాన్ని అడిగాడు ముకుందం.


"నాది లోటు బడ్జెట్ బాబూ! ఇందులో అకౌంట్ లేదు" చెప్పాడు.

* * *

ఇక, ఆ రోజంతా ఆఫీసులో అదే సంభా

## పాఠకుల శీర్షిక — మరపురాని సంఘటన

అనారోగ్యం మూలంగా 1990 లో మా నాన్నగారు చనిపోయేటప్పటికి నా వయసు పన్నెండేళ్ళు. దేవతలాంటి మా అమ్మతో బాటు ఊహ తెలియని తొమ్మిదేళ్ళ మా చెల్లాయి. ఆరేళ్ళ మా తమ్ముడు అప్పటి మా కుటుంబ సభ్యులు. అప్పుడు నేను 7 వ తరగతి చదువుతున్నాను. ఒక ఇల్లు తప్ప నాన్నగారు సంపాదించిన ఆస్తులేమీ లేవు. ఒకవేపు చదువుకుంటూ, మరోవేపు చిన్న వ్యాపారం చేసి మా అమ్మకి సాయపడుతూ ఎలాగో 10వ తరగతి వరకూ నా చదువు కొనసాగించాను. ఇక చెల్లాయి పెళ్ళి బాధ్యత నా మీద పడింది. ఆ బాధ్యతను ఆనందంగా స్వీకరించాను. అప్పటి నుంచి ఎనిమిదేళ్ళపాటు మా చెల్లెలి పెళ్ళి కోసం శ్రమించాను. అమ్మ ప్రోత్సాహం, మిత్రుల సహకారం నా లక్ష్య సాధనకు తోడ్పడ్డాయనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. 1998లో మా చెల్లాయి పెళ్ళి కుదిరింది. నేను సంపాదించిన దానికి తోడుగా కొస్త అప్పు చేయాల్సి వచ్చింది. పెళ్ళికార్డులు చాలా అందంగా ముద్రింపచేశాను. ఢిల్లీ, మద్రాసు తదితర ప్రాంతాలలో ఉన్న మా బంధువర్గం అంతా మా చెల్లాయి పెళ్ళికి తరలి వచ్చింది. పెళ్ళి చాలా శాస్త్రోక్తంగా, ఘనంగా జరిగింది. చిన్నపిల్లాడినైనా, బాధ్యత నెత్తిమీద వేసుకుని, పెళ్ళి ఘనంగా జరిపించావురా అని మా బంధువర్గం అంతా నన్ను మెచ్చుకుంది. మా అమ్మ కళ్ళతోనే నన్ను ఆశీర్వదించింది. అప్పుడు ఆనందంతో నా కళ్ళు చెమర్చాయి. మా బంధువర్గం అంతా నన్ను మెచ్చుకున్న ఆ సంఘటనను నేను ఎన్నటికీ మర్చిపోలేను. అది నాటికీ, నేటికీ, ఏనాటికీ నా జీవితంలో మర్చిపోలేని సంఘటన.





# ఆడాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

## అమ్మో! ఆడపిల్ల!!



చాలా కాలం క్రితం ఆడపిల్లల్ని బడికి పంపేవారు. కాదు. చాకలి పద్దు రాసే పాటి అక్షరజ్ఞానం ఉంటే చాలు అని వీధిబడికి పంపి పెద్ద బాలశిక్ష పూర్తి చేయించేవారు. ఆ చదువు అయ్యాక ఇంటి పట్టున ఉంటూ బువ్వలాటలు, లక్కపిడతలు, చింతపిక్కలు, గుజ్జనగూళ్ళు, దూదుంపుల్ల, దాగుడుమూతలు, గవ్వలు లాంటి ఆటలతో కాలక్షేపం చేసేవారు ఆడ పిల్లలు. కాని ఆ కాలం చెల్లిపోయింది.

అలా మొదలైన ఆటల వరకే పరిమితం అయిన స్త్రీలు నేడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారతదేశానికి పతకాలని సంపాదించి పెడుతూ ప్రపంచ అథ్లెట్ రంగంలో మన జాతీయ జెండాలు ఎగురవేస్తున్నారు.

ఆడపిల్లలే కదా అన్న దశ నుంచి 'అమ్మో! ఆడపిల్ల' అన్న దశకి ఎదుగుతున్నారు. ఆ కోవకి చెందిన స్త్రీ రత్నం 'అంజు జార్జి' ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత దేశానికి తొలి పతకాన్ని అందించటం ద్వారా అంజు భారత అథ్లెటిక్స్ రంగానికి కొత్త ఊపిరి పోసింది. గతంలో ఒలింపిక్స్‌లో మిల్కాసింగ్, పి.టి. ఉష తృటిలో పతకాల్ని చేజార్చుకోగా, లాంగ్ జంపర్ అంజు జార్జి (26) ఈ మధ్య జరిగిన తొమ్మిదవ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభా పాటవాల్ని ప్రదర్శించి కాంస్య పతకాన్ని సాధించిన తొలి భారతీయు రాలిగా చరిత్ర సృష్టిం చింది. తత్ఫలితంగా భారత్‌లోని ఔత్సాహిక అథ్లెట్స్‌కి స్ఫూర్తి ప్రదాతగా నిలిచింది. *

షణ. లక్షల్లో సొమ్ము డిపాజిట్‌చేసి నష్టపోయిన వాళ్లంతా ఆ సొమ్ము రాబట్టుకు నేందుకు ఏం చేయాలోననే వ్యూహరచనలతోనే కాలం గడిచింది. సామూహికంగా వచ్చిన ఈ పెద్ద సమస్య ముందు జనార్థనం పదవీ విరమణ చిన్న గీతగా మారిపోయింది.

ఇప్పుడెవరి దృష్టీ 'వీడ్కోలు సభ' మీద లేనే లేదు. ఈ నేపథ్యంలో సాయంత్రం అయిదెప్పు డయిందో, జనార్థనం ఎప్పుడెళ్ళిపోయాడో గుర్తించే స్థితిలో ఆఫీస్ సిబ్బంది లేనే లేదు.

నెమ్మదిగా ఇల్లు చేరుకున్నాడు జనార్థనం. కాళ్ళకు నీళ్ళిచ్చింది ఆఖరి కూతురు ప్రమద.

"అయిపోయిందమ్మా! జీవితంలో ఓ ప్రధాన ఘట్టం ముగిసింది. మీ నాన్న ఈ క్షణంలో పెద్ద నిరుద్యోగి" అంటూ లోనికి అడుగుపెట్టాడు జనార్థనం.

"ఏం ఫర్వాలేదు నాన్నా! నేనుద్యోగం చేస్తాను. కొడుకులా నిన్ను చూసుకుంటాను" అంది ప్రమద.

దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ఆమె తల నిమిరాడు జనార్థనం.

రాత్రి కరెంటు పోయి చుట్టూ చీకటి, జనార్థనం మనసులోలాగే.

* * *

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెద్దమొత్తంలో వస్తాయని తెలిసిన ఫైనాన్స్ కంపెనీల ఏజెంట్లు, ప్రయివేటు బ్యాంకుల ప్రతినిధులు జనార్థనాన్ని రోజుకోసారైనా కలిసి 'విష్' చేయడం ప్రారంభించారు.

వీధికొకటి చొప్పున వెలసిన చోటామోటా చిట్‌ఫండ్ సంస్థల యజమానులు కూడా తమ ఉద్యోగులను జనార్థనం దగ్గరికి పంపి తమ సంస్థల్లోని డిపాజిట్లకు 'అత్యధిక వడ్డీ' ఆకర్షణగా నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.


ఓ రోజు తీరిగ్గా తన పి.ఎఫ్ సొమ్ము ఎంతొ స్తుందో లెక్కవేశాడు జనార్థనం. సుమారు 2 లక్షలకు పైగా రావచ్చు. వన్ మంత్ లోగా ఆ డబ్బు వచ్చేలా ఏర్పాటు చేస్తానంటూ ఆఫీసర్ ఇచ్చిన హామీ గుర్తొచ్చింది జనార్థనానికి.

"ఈ సొమ్మును చిల్లరగా ఖర్చు చేయ కుండా ప్రమద పెళ్ళి చేయాలి. తన దగ్గర అంత పెద్ద మొత్తంలో డబ్బుందంటే చాలు బ్యాంకువాళ్ళే కాదు, బంధువులు కూడా కాకుల్లా వాలుతారు" అనుకున్నాడు జనార్థనం.

ఆఫీసు నుంచి ముకుందం వచ్చాడోరోజున జనార్థనం ఇంటికి. ఆ కబురు ఈ కబురు చెప్పుకున్నాక అసలు విషయానికి వచ్చాడతడు. "కొత్తగా కస్తూరి బ్యాంకు వెలిసింది. ఆఫీసు స్టాఫంతా అందులో అకౌంట్స్ తెరుస్తున్నారు. మీరు కూడా కనీసం లక్షయినా అందులో డిపాజిట్ చేస్తే బాగుంటుంది" సూచించా డతడు. వెంటనే ఏం చెప్పాలో తోచక జనా ర్థనం మాట్లాడకపోయేసరికి అదే అవకాశంగా తీసుకున్న ముకుందం వడ్డీ ఆకర్షణల గురించి చెప్పడం ప్రారంభించాడు.

"ముకుందా..! డిపాజిట్‌దార్లకు కుమారి బ్యాంకుకు దారి చూపించింది నువ్వేనట కదా!"

"అవునండీ. ఒక్క ఉద్యోగంతో ఏం సరిపోతుంది? రెండో ఆదాయం కోసం పార్ట్ టైం. కుమారి బ్యాంకు రాజమౌళి మొదట్లో బాగానే నిర్వహించాడు బ్యాంకుని. తర్వాత్త ర్వాతే, రోడ్లు పట్టని పడవకార్ల షికార్లు, మాటి



మాటికీ మలేషియా, మారిషస్ ప్రయాణాలు, ప్రతిరోజు 'మినరల్ వాటర్'తో స్నానాలు.. నవాబు మనుమడిలా ఫీలవుతూ దర్జా వెలిగించి బోర్డు తిప్పేశాడు. ప్రజల నెత్తిన శఠగోపం పెట్టాడు. ఇప్పుడతడు ఎక్కడకు ఉడాయించాడో చివరకు ప్రభుత్వం కూడా కనుక్కోలేక పోతోంది" చెబుతున్నాడు ముకుందం.

"మళ్ళీ కస్తూరి బ్యాంకు గొడవలో తల దూర్చడమెందుకో? ఇంటి పేరు కస్తూరి.. ఇంట్లో గబ్బిలాల కంపు చందాన తయారవుతుందేమో చివరకు" సలహా ఇవ్వబోయాడు జనార్ధనం.

ముకుందం ఒక్క క్షణం గుర్రుగా చూశాడు జనార్ధనం వంక. తర్వాత నెమ్మదిగా అన్నాడు.

"అనుమానంతో చూస్తే అభివృద్ధి ఇంకెక్కడండీ? చేదు అనుభవాలు మరిచిపోతూ మంచి జరుగుతుందనే ఉద్దేశంతోనే మరో అడుగు ముందుకు వేయాలి. అదే నా సిద్ధాంతం"

"సరే" అన్నాడు జనార్ధనం.

"పాజిటివ్‌గా ఆలోచించండి. ఈసారి తగిన జాగ్రత్తలతోనే మనవారిని చేరుస్తున్నాను. మీ పి.ఎఫ్ సొమ్ముకు భద్రత కస్తూరి బ్యాంకు"

"ఆలోచిస్తాను" చెప్పాడు జనార్ధనం. ముకుందం సెలవు పుచ్చుకుని వెళ్ళిపోయాడు.

ఇంతలో ప్రయివేట్ క్లాసు నుంచి వచ్చిన ప్రమద తండ్రిని ప్రశ్నించింది "ఆ వెళ్ళేది ఎవరు నాన్నా?"

"సహోద్యోగి ముకుందం. తనకు తెలిసిన బ్యాంకులో పి.ఎఫ్. సొమ్ము వేయమని సలహా ఇచ్చేందుకు వచ్చాడు. మన 'కృషి'.. వాళ్ళ ఖుషీ" అన్నాడు జనార్ధనం.

ఆ రాత్రి భోజనాలదగ్గర ప్రమద అడిగింది.

"ఆ వచ్చిన సొమ్ము ఎక్కడ దాచాలని నీ ప్లాన్"

"చిట్‌ఫండ్స్ చీట్‌ఫండ్స్ అవుతున్నాయి. ప్రయివేటు బ్యాంకులు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ప్రతి ఆర్థిక సంస్థకూ భద్రత కరువవుతుందనే బెంగ ప్రజలందరిలోనూ నెలకొంది. అందుకే ఒకటి ఆలోచించా. చెబితే నీకు వింతగా ఉంటుంది. చెప్పనా?"

చెప్పమన్నట్లు ఆసక్తిగా చూసింది ప్రమద.


"ఇదో కథ. చిన్నప్పుడెప్పుడో చదివిన కథ. అందులో ఓ ముసలివాడున్నాడు. రోజు తను సంపాదించే సొమ్ముని పాడుపడిన కోవెల వెనుక తవ్విన చిన్న గోతిలో భద్రపరిచేవాడు" జనార్ధనం ఇంకా చెప్పబోతుంటే ప్రమద అడ్డుకుని అంది, "ఈ కథ నాకు తెలుసు. ముసలివాడు డబ్బు దాచుకుంటున్న సంగతి పసిగట్టిన ఓ దొంగ ఓ రోజు ఆ సొమ్మంతా దోచుకుపోతాడు. లబోదిబోమని ఏడ్చిన ముసలివాడికి గోతుల్లో డబ్బు దాస్తే భద్రత ఉండదనే కనువిప్పు కలుగుతుంది. అంతేకదూ!"

"ఆ కథ అంతే! మారిన పరిస్థితుల్లో మనమిప్పుడు దొంగల చేతుల్లోనే డబ్బు పోసి లబోదిబోమంటున్నాం. ఈ దొంగలు సూటూ బూటూ వేసుకుంటారు. మారుతీ కార్లలో తిరుగుతుంటారు.

మన సొమ్ముతో జల్సా చేస్తూనే మనపై ఆధిపత్యం చలాయిస్తుంటారు. అందుకే, ఒక్కసారి అదే కథను పునరావృతం చేస్తే ఎలాగుంటుందా? అనేది నా చిలిపి ఊహ. కనీసం నా జీవితకాలం. 'అధికవడ్డీ'కి ఆశ పడితే అసలుకే ముప్పు కదూ.

మన 'అసలు'ను కాపాడుకుంటే అంతే చాలు. అందుకే, పి.ఎఫ్. సొమ్ము భద్రంగా ఎక్కడ దాచాలో నాకు తెలిసి పోయింది. ఏ దొంగకూ తాళంచెవి అంద కుండా తెలివిగా సొమ్ము దాచుకునే భద్రమైన స్థలం అది. ఆ సొమ్ము రానీ.. నీకు కూడా ఆ స్థలం చూపిస్తా" అన్నాడు జనార్ధనం.

ప్రమదకు కుతూహలంగానే ఉంది. తన తండ్రి తన పెళ్ళయ్యేదాకా ఆ సొమ్ము ఎక్కడ దాస్తాడోనని. ☆



## నానా అగచాట్లు పడితేనే...

బికినీలో సెలీనాజైట్లీని చూసి సౌందర్యారాధకులు గుటకలు మింగుతున్నా, ఆమె అలా కనిపించడానికి మాత్రం పాపం నానా అగచాట్లు పడిందట. జాన్‌షీ సినిమాలోని ఆమె బికినీలో కనిపించే పాట షూటింగ్ తీస్తున్నారు. ఆ పాటకి ప్రభు దేవా డ్యాన్స్ డైరెక్టర్. ఆయనగారు చెప్పే స్టెప్పులెయ్యడానికి పెద్ద పెద్ద హీరోలు అగచాట్లు పడతారు. మన సెలీనాకేమో పాపం డ్యాన్స్ అంతంత మాత్రం! అందులో బికినీపై నిలబెట్టి నేను చెప్పిన స్టెప్పులెయ్యమని చెప్పాడట ప్రభుదేవా! ఆయన ఎన్నిసార్లు చెప్పినా బికినీపైన ఆ డ్యాన్స్ చెయ్యలేనంటూ నిలబడిపోయిందట! దాంతో ప్రభుదేవా 'ఈమెకి స్టెప్పులు చెప్పడం నా వల్ల కాదు' అంటూ చేతులెత్తేశాడు. అక్కడే వున్న హీరో ఫర్దీన్‌ఖాన్, "దేవా చెప్పినట్లు చెయ్యి, లేకుంటే సినిమాలో నుంచి గెంటేస్తా" అంటూ నానా బూతులూ తిట్టడంతో సెలీనా అలిగి స్పాట్ నుంచి తుర్రమని ఉడాయించబోతే ఫర్దీన్ తండ్రి ఫిరోజ్ బ్రతిమాలి మరీ ఆమెను షూటింగ్‌స్పాట్ తీసుకెళ్ళాడట. (మరి సినిమాలో అదే ఆఖరు సాంగ్). "తెరపైన కనిపిస్తే చొంగ కారుస్తూ నన్ను చూస్తారు కానీ అలా కనిపించడానికి నేనెన్ని అగచాట్లు పడ్డానో వాళ్ళకేం తెలుసు?" అంటూ సెలీనా తన గోడు వెళ్ళబోసుకుందట ఓ ఫ్రెండ్ దగ్గర.